వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 22 డిసెంబర్ 2024

ఇండియా బుక్ రికార్డ్స్ అవార్డు పొంది న

బాలుడిని అభినందించిన జిల్లా కలెక్టర్

రాజంపేట అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఇండియా బుక్ రికార్డ్స్‌లో చోటు సంపాదించి అవార్డు పొందిన అన్నమయ్య జిల్లా రాజంపేట ముకుందర్ గడ్డకు చెందిన వీఆర్వో షేక్ ముజీబ్, షేక్ మసుద బేగం దంపతుల కుమారుడు చి.షేక్ మహమ్మద్ ముష్బాక్ సిద్ధికిని, చిన్నారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లో చి.షేక్ మహమ్మద్ ముష్బాక్ సిద్ధికి తల్లిదండ్రులు కలెక్టర్ ను ఆయన చాంబర్లో కలిశారు. తమ కుమారుడు చిన్న వయసు నుంచే ఎంతో చలాకీగా ఉండేవాడని ప్రస్తుతం ఒకటిన్నర సంవత్సరాల వయసులో 27 రకాల పండ్లు, కూరగాయలు, జంతువులు, పక్షులను, వృత్తులను, వాహనాలను స్వాతంత్ర సమరయోధులు మనిషి శరీర భాగాలు బొమ్మలు, ఆకారాలు చర్యల పదాలు ఆంగ్ల అక్షరాల ఆల్ఫాబెట్స్ మనుషులు, జంతువులు పక్షుల శబ్దాలు చాలా స్పష్టంగా గుర్తించడంతో ఇండియా బుక్ రికార్డ్స్ వారు ఇటీవల బాలునికి అవార్డు జారీ చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. చిన్నారి ప్రతిభ పాటవాలను మరింత ప్రోత్సహించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకునేలా బాగా చదివించాలని కలెక్టర్ సూచించారు.

రాతి చెరువును సందర్శించిన ఇరిగేషన్ ఎఈఈ

సుండుపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని ఈడిగపల్లె గ్రామ సచివాలయం నందు రెవెన్యూ సదస్సుకు హాజరైన ఇరిగేషన్ ఏ ఈ ఈ నాగేంద్ర నాయక్ ను పలువురు రైతులు రాతి చెరువుకు అక్రమనకు గురైందని అర్జీలు సమర్పించారు. అందుకు స్పందించిన ఆయన అక్రమణ గురైన రాతి చెరువును సందర్శించారు .వీరి వెంట గ్రామ సర్వేయర్ యోగానందరెడ్డి. కళ్యాణ్ బాబు. కూటమి నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆక్రమణకు గురైన రాతి చెరువు పై నివేదిక పై తయారు చేసి ఇస్తే పై అధికారులకు పంపుతామని బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రాతి చెరువు రెండు మూడు చోట్ల మరవ కింద భాగాన స్లాబ్ డ్యామేజ్ అయిందని డ్యామేజ్ అయిన పనులు త్వరగా రిపేరు చేస్తామన్నారు.

డ్రైనేజీ వ్యవస్థపై ఎందుకింత నిర్లక్ష్యం..!

- కొత్త కాలనీలకు డ్రైనేజీ వసతి కలేనా.. - 90శాతం పైగా గ్రామ పంచాయితీలలో దశాబ్దాలుగా డ్రైనేజీల అభివృద్ధి కరవు

- దీర్ఘకాలిక సమస్యలపై కూటమి నేతల్లో కరవైన స్పందన..

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లా వ్యాపితంగా మేజర్ గ్రామ పంచాయితీల మొదలు, మున్సిపల్ కేంద్రాల్లో సైతం డ్రైనేజీ వ్యవస్థపై పూర్తిస్థాయిలో నిర్లక్ష్య వైఖరి కొనసాగుతున్నది. డ్రైనేజీ వ్యవస్థ బాగున్నప్పుడే పారిశుద్య సమస్యలుండవన్న విషయం తెలిసి కూడా దశాబ్దాల తరబడి డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోని పరిస్థితులు అత్యంత దారుణం. జిల్లాలోని డివిజన్ కేంద్రాలైన రాజంపేట, రాయచోటి, మదనపల్లిలతో పాటు నియోజకవర్గ కేంద్రాలైన రైల్వేకోడూరు, పీలేరు, తంబళ్లపల్లిల్లోనే ఇలాంటి పరిస్థితులుంటే పట్టించుకునే నాధుడే కరవయ్యారు. రైల్వేకోడూరు, నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి తదితర మేజర్ గ్రామ పంచాయితీలలో డ్రైనేజీ వ్యవస్థ అష్టవ్యస్తంగా తయారై మురికినీరు రోడ్లపైనే నిలిచిపోతూ పాదచారులు ఎదుర్కొంటున్న సమస్యలు అంతా ఇంతా కాదు. జిల్లా వ్యాపితంగా 90కి పైగా మేజర్ గ్రామ పంచాయితీలలో ఇవే పరిస్థితులున్నా ఎవ్వరికి చీమ కుట్టినట్టైనా లేకపోవడం విచారకరం. కోట్ల రూపాయల ఆదాయమున్న మున్సిపాలిటీలు, మేజర్ గ్రామ పంచాయితీలలోనే డ్రైనేజీవ్యవస్థ దారుణంగా ఉంటే ఆదాయం లేని మా మూలు గ్రామ పంచాయితీలలో డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసు కోవచ్చు. కనుక ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి సంబంధించి సుదీర్ఘ కాలం నుండి చూపిస్తూ వస్తున్న నిర్లక్ష్య వైఖరిని గుర్తించి శాశ్వత ప్రాతిపదికన ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలలో డ్రైనేజీ వ్యవస్థను దీర్ఘకాలిక ప్రణాళికతో శాశ్వతంగా అభివృద్ధి పరిచేందుకు వీలుగా ప్రత్యేక నిధులు కేటాయించడం ద్వారా అటు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడడంతో పాటు అనారోగ్య సమస్యల నుండి ప్రజలను కాపాడినవారవుతారని గుర్తించాల్సి ఉంది. అన్నమయ్య జిల్లా వ్యాపితంగా పురాతనకాలం నాటి డ్రైనేజీ వ్యవస్థతోనే కాలం గడిపేస్తున్నారు. పారిశుద్ధ్యం సమస్యలు అధికమైనప్పుడు అనారోగ్య సమస్యలు కూడా ఎక్కువవుతాయి. ఇక దోమల బెడద ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరముండదు. ఉన్న దీర్ఘకాలిక సమ స్యల్లో అత్యంత ముఖ్యమైన సమస్యగా డ్రైనేజీ సమస్యను చెప్పుకోవచ్చు. అయితే ఇంతటి అత్యంత ముఖ్యమైన సమస్యను కారణాలు ప్రక్కనుంచితే అటు ప్రభుత్వం, ఇటు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్, పంచాయితీ అధికారులు పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తుండడం సర్వసాధారణ విషయంగా మారడం దురదృష్టకరం. కొన్ని పంచాయితీల్లో అయితే డ్రైనేజీ వ్యవస్థే కానరాదు. ఇలాంటివి సుమారుగా 60 శాతం పైగా ఉంటాయని అంచనా, అలాగే మున్సిపాలిటీల్లో సైతం ఇలాంటి పరిస్థితులు ఉండడం శోచనీయం, డ్రైనేజీ సరిగ్గా లేక మురికినీరు రోడ్లపైనే పారడం చూస్తే ఆ ప్రాంతాల్లో ఆరోగ్య పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. దశాబ్దాలుగా డ్రైనేజీల అభివృద్ధిని పూర్తిగా వదిలేశారని చెప్ప వచ్చు. కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ నేతలు కూడా అభివృద్ధి కంటే వారి వ్యక్తి గత ప్రతిష్ట పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ సభ్యత్వాల నమోదులో చూపుతున్న శ్రద్ధ అభివృద్ధి విషయంలో కూటమి నేతల్లో కనిపించడం లేదు. ఇక జిల్లాలో వందల సంఖ్యలో కొత్తగా వెలుస్తున్న కాలనీలకు డ్రైనేజీ వసతి కల్పించాలన్న విజ్ఞప్తులు ఎక్కువవుతున్నాయి. డ్రైనేజీ వసతి లేని కారణంగా కొత్త కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఉన్న పాత కాలం నాటి డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగ్గా

లేనందున అనేకచోట్ల మురికినీటిని రోడ్లపైకి వదిలేసే పరిస్థితి నెలకొంది. మురికినీరు రోడ్లపై పారుతుండడంతో ఈ నీటి మీదుగానే పాదచారులు వాహనాలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరికొంతమంది డ్రైనేజీ వసతి ఉన్నా రోడ్లపైనే చెత్తా చెదారంతో పాటు మురికినీటిని వదిలేస్తుండడం జరుగుతుంది. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూడా మున్సిపాలిటీని వివిధ వర్గాల ప్రజలు కోరుతున్నారు.

- రోడ్లపై కాలువల్లో చెత్తా చెదారం

జిల్లాలో రోడ్లపై, కాలువల్లో వివిధ వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు చెత్తా చెదారాన్ని పడేస్తుండడం వల్ల చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. కాలువల్లో చెత్తా చెదారం పడేస్తుండడం వల్ల మురికినీరు సాఫీగా వెళ్ళలేని పరిస్థితితో పాటు కాలువలు పూడిపోయి మురికినీరు పారక రోడ్లపైకి వస్తుండడం జరుగుతుంది. ఈ కారణంగా వర్షాలు కొద్దిగా భారీగా పడితే కాలువల్లోని మురికినీరు రోడ్లపైకి ప్రవహిస్తుండడం జరుగుతుంది. అలాగే రోడ్లపై చెత్తా చెదారం పడేస్తుండడం వల్ల వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము విపరీతంగా లేస్తూ పాదచారులకు, ద్విచక్ర వాహనదార్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై కాలువల్లో చెత్తా చెదారం పడేస్తున్నా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోని పరిస్థితులు దారుణం. చెత్తా చెదారంతో పాటు కుళ్ళిపోయిన కూరగాయలు మొదలు మటన్, చికెన్ వేస్ట్‌ను తీసుకొచ్చి బైపాస్, శివారు ప్రాంతాల్లో వేసి వెళుతున్నారు. దీంతో కంపు, దుర్వాసన అధికమవుతుంది. ఈ కారణంగా బైపాస్ రోడ్లు.. శివారు ప్రాంతాల్లో దుర్వాసనతో పాటు అపరిశుభ్ర పరిస్థితులు ఎక్కువవుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థపై కొనసాగుతున్న నిర్లక్ష్య వైఖరిని ప్రభుత్వం గుర్తించి డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు వీలుగా ప్రత్యేక చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరాన్ని గుర్తించడం ద్వా

శ్రీనివాసరాజు సమక్షంలో పలువురు జనసేనలో

రాజంపేట అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఎల్లటూరి శ్రీనివాసరాజు సమక్షంలో పలువురు శనివారం జనసేన పార్టీలో చేరారు. ్రయల్లటూరు భవన్లో జరిగిన కార్యక్రమంలో రాజంపేట మున్సిపాలిటీ మన్నూరుకు చెందిన జనసేన నాయకులు మావిళ్ల మల్లి ఆధ్వర్యంలో యల్లటూరు శ్రీనివాస రాజు నాయకత్వాన్ని బలపరచడానికి మహిళలు,యువకులు పార్టీలో చేరారు.వారికి యల్లటూరు శ్రీనివాస రాజు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కొట్టం రమణ, కొట్టం మంజుల, చల్లా గురుమూర్తి, చల్లా ఓబులమ్మ, చల్లా వెన్నెల , బండారు సుమంత్, మావిళ్ల ఆది లక్ష్మి, మావిళ్ల గణేష్ రాయల్ తదితరులు పార్టీలో చేరారు. పోకల ప్రభాకర్, మావిళ్ల రవి, నారా మణి, నారదామధు ,మాజీ హాస్పిటల్ మెంబర్, నారదాసు రామచంద్ర, మావిళ్ల మల్లి, పత్తి నారాయణ ,కుళాయప్ప, అనుమలగుండం నాగరాజ, బాస్కర్, కొమ్మినేని సుబ్బరాయుడులు సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు.

రెండు కిడ్నీలు పనిచేయని పేద విద్యార్థినికి లక్ష రూపాయలు

స్వంత నిధులు అందజేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని, తల్లి

రాయచోటి డిసెంబరు 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నవంబర్ 27న కే.వి.పల్లి అదర్శ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని బి.జాహ్నవి కి రెండు కిడ్నీలు పనిచేయక వారానికి 3 సార్లు డయాలసిస్ చేసుకుంటూ స్టేజి 5 లో ఉన్న విషయం కలెక్టర్ దృష్టికి వచ్చింది. సదరు విద్యార్థినికి వైద్య సహాయం నిమిత్తం మరిన్ని వివరాలతో కలెక్టరేట్లో కలవమని పాఠశాల ప్రిన్సిపాల్ కు కలెక్టర్ సూచించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యండపల్లి బాలాజీ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని జాహ్నవి మరియు జాహ్నవి తల్లి కాంతమ్మతోపాటు కలెక్టర్ గారిని కలిసి ఆరోగ్య పరిస్థితిని వివరించారు. వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా తన వ్యక్తిగత నిధుల నుండి ఒక లక్ష రూపాయలు చెక్కును విద్యార్థిని జాహ్నవికి కలెక్టర్ అందజేశారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై తక్షణం స్పందించి మానవత్వంతో గొప్ప మనసు చాటుకుని ఆర్థికంగా సొంత నిధులు సహాయం అందజేసిన కలెక్టర్ కు విద్యార్థిని, ఆమె తల్లి మరియు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి బాలాజీ, డాక్టర్ దివి కృష్ణారెడ్డి, పులి శివారెడ్డి, టి మధు తదితరులు పాల్గొన్నారు.

వరి రైతుల కష్టాలు వర్ణనాతీతం..

దువ్వూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కేసీ కెనాల్ కింద గొట్టపు బావుల కింద వరి సాగు చేసిన రైతుల కష్టాలు వర్ణణాతీతంగా ఉన్నాయి. వరి పంట ఎందుకు వేశామో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి పంట ప్రస్తుతం వరి కోతలు మొదలయ్యాయి. వరి కోతలు మొదలైనప్పటి నుండి గత 10రోజులుగా బంగాళఖాతంలో వాయుగుండాలు రావడంతో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. దిగుబడి ఇంటికి వచ్చే సమయంలో వర్షాలు రావడంతో వరి పంట భూమి పైన వాలిపోతుంది. దీంతో వరి కంకులు బురదమయంగా మారి పోతున్నాయి. దీనికి తోడు వరి పంటను బయటికి తీయాలంటే వరికోత యంత్రాల డిమాండ్ పెరిగింది. వరి కోసేందుకు గాను రెండు రకాల యంత్రాలుంటాయి. అందులో గొలుసుకు సంబంధించిన యంత్రంతో వరి పంట కోయాలి. ప్రస్తుతం దానికి డిమాండ్ ఉంది. వరి కోయాలంటే ఎకరాకు 4వేల 500రూపాయలు డిమండ్ చేస్తున్నారు. అలాగే ఎక్కడో ఒక చోట వరి ధాన్యాన్ని ఎండబెట్టాలంటే ప్రతి రోజు రాత్రి పూట వర్షాలు రావడంతో వరి పండించిన రైతులు కష్టాలు చెప్పుకోలేకపోతున్నారు. ప్రతి రోజు ఆరబెట్టడం తిరిగి పట్టలతో కప్పడం అంతా చేసి వర్షంతో ధాన్యం తడిసిపోతుందని రైతులు వాపోతున్నారు. గత 4, 5 సంవత్సరాలుగా డిసెంబర్ నెలలో ఇటువంటి వాయుగుండాలు ద్వారా వర్షాలు రాలేదని ఈ ఏడాది మాత్రమే రైతులను వర్షాలు పడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి రైతులతో పాటు మినుము రైతులు కూడ కష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఏమి చేయకపోయిన వరి రైతులకు కష్టాలు మాత్రం ఎక్కువగా ఉన్నాయని వారు ఎవరికి చెప్పుకోలేక పండించిన ధాన్యాన్ని తడిచిపోకుండా కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో రైతులకు పంట దిగుబడులను ఆరబెట్టేందుకు గాను సబ్సిడీపై ఉచితంగా ప్లాస్టిక్ పట్టలు అందజేసేవారు. ప్రస్తుతం గత రెండు, మూడు సంవత్సరాలుగా వాటిని నిలిపివేశారు. ఇప్పటికైన రైతులకు అవసరమైన ప్లాస్టిక్ పట్టలను అందజేయాలని కోరుతున్నారు.

నీటి సంఘం అధ్యక్షులను సన్మానించిన యల్లటూరు

రాజంపేట, డిసెంబర్,21, ప్రభాత వార్త

ఈనెల 14న జరిగిన నీటి సంఘం ఎన్నికలలో కూటమిపార్టీ తరపున ఎన్నికైన రాజంపేట మండలం లోని సాగునీటి చెరువుల సంఘం అధ్యక్షులను శనివారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజుతన కార్యాలయానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మనపైఉంచిన నమ్మకం ను ఒమ్ము కాకుండా చూడాలన్నారు. సాగు నీటి చెరువులు, కాల్వల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అదికంగా నిధులు కేటాయిస్తుందన్నారు. ఇటీవల ఎన్నుకోబడిన నీటి సంఘం అధ్యక్షులు వాటి అభివృద్ధికి కృషి చేసి సాగుకు నోచుకోని అనువైన భూముల సాగుకోసం తమ వంతు కర్తవ్యం నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మహేష్, నారాయణ, రామోహన్ లతో పాటు పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో నందలూరు మాజీ జెడపిటీసీ శివరామ రాజు నాయకులు షబ్బీర్ అహ్మద్, అబూబ్ కర్, ఉమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

బిసి వసతిగృహాల ఏర్పాటు

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో బిసి వసతిగృహాల ఏర్పాటు చేయాలని ఏపి బిసిసంక్షేమ శాఖామంత్రి కె.సవితమ్మకు ఆపార్టీ అన్నమయ్యజిల్లా బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ విజ్ఞప్తి చేశారు.శనివారం విజయవాడలోని మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. బిసిసమస్యల గురించి ఆమెకు వివరించారు. వైకాపా ప్రభుత్వం హాయాంలో అవలంభించిన విధానాలతో బిసి సంక్షేమ వసతి గృహాలు శిధిలావస్థకు చేరుకొన్నాయన్నారు. వసతి గృహాల అభివృద్ధి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరామని ఆయన తెలిపారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

ఎల్ఎస్‌పీ కమిటీ చైర్మన్‌గా ఈగ వెంకటరమణారెడ్డి

బద్వేలు,డిసెంబర్ 21,ప్రభాతవార్త :

ఎల్ఎస్‌పీ కమిటీ చైర్మన్‌గా చెన్నంపల్లె చెరువు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చెముడూరు గ్రామానికి చెందిన ఈగ వెంకటరమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఈ నెల 14వతేదిన నియోజకవర్గంలో ఆయకట్టు చెరువులకు సంబంధించి ఎన్నికలు జరిగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు ఈ ఎన్నికలలో పోటీ చేయడం మరియు ప్రధాన పార్టీ వైసీపీ వారు పోటీ చేయకపోవడంతో కూటమికి చెందిన అభ్యర్థులే అన్ని చోట్లా నీటి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన లోయర్ సగిలేరు ప్రాజెక్టు చైర్మన్ ఎన్నికలో ఆయా నీటి సంఘాల చైర్మన్‌లు ఎల్ఎస్‌పీడ్యాం కమిటీ చైర్మన్‌గా ఈగ వెంకట రమణారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తమ కుటుంబం వీరారెడ్డి కుటుంబం వెన్నంటే ఉందని, అందుకు ప్రతిఫలంగా తనకు ఈ రోజు ఈ పదవి దక్కినందుకు సంతోషిస్తున్నానన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డిలకు కృత జ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యల సాధనకు ఆయా సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్‌ల సహకారంతో పరిష్కరిస్తానని తెలిపారు. రాబోయే రోజులలో రైతులకు తన సేవలు మరింత విస్తృత పరుస్తానని తెలియజేశారు. అంతేగాక తనను ఎన్నుకున్న నీటి సంఘాల చైర్మన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈయనతోపాటు వైస్‌చైర్మన్‌గా తిప్పలూరి రామమోహన్‌రెడ్డి ఎన్నుకున్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

సైడు కాలువలు లేక వర్షపు నీరు ఎటు పోక

ప్రభుత్వాలు మారుతున్న మారని దుస్థితి

రోడ్డుపై నీరు నిలవడంతో వాహనదారుల అవస్థలు

ఎర్రగుంట్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఎర్రగుంట్ల పట్టణంలోని కడప రోడ్డులో గల మార్కెట్ యార్డ్, ఆర్టిసి బస్టాండ్ సమీపంలో, మహేష్ నగర్ సమీపంలో చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలబడి చెరువులను తలపిస్తుంది. సైడ్ కాలువ లేని కారణంగా వర్షపు నీరు ఎటు పోలేక రోడ్డుపైన నిలబడిపోవడంతో వాహనదారుల రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్న, మున్సిపల్ కమిషనర్లు మారుతున్న, గ్రామ పంచాయతీ నగర పంచాయతీగా అభివృద్ధి చెందిన అభివృద్ధి అనేది కాగితాలకే పరిమితం అవుతుంది కానీ అమలులో లేదనేది ఈ దుస్థితి చూస్తే అర్థమవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నగర పంచాయతీ లోని ప్రజల సమస్యలు చూస్తుంటే ఊరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని విజ్ఞానవంతుల మాట. నగర పంచాయతీ కు రావాల్సిన పన్నుల విషయంలో అధికారులు ఎంత చురుకుగా ఉండి ప్రజల ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తారో అదే చురుకుదనంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా కావాల్సిన అభివృద్ధి పనులు కూడా చేస్తే అధికారులు ప్రజల మన్ననలు పొందుతారు. ఇదే రోడ్ల పైన తిరుగుతున్న అధికారులకు ఈ సమస్యల కనబడవా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి సమస్యలు తీసుకుని పోతే తాత్కాలిక ఉపశమనం కోసం ట్యాంకర్ తో నీళ్లను తోడడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కడప రోడ్డులో సైడు కాలువలు ఏర్పాటుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి

మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

ద్విచక్రవాహన దారులు హెల్మెట్లు ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణగా ఉంటుందని మదనపల్లె డీఎస్పీ కొండయ్యనాయుడు తెలిపారు. శనివారం మదనపల్లె పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ నుంచి డీఎస్పీ కార్యాలయం వరకు హెల్మెట్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది, స్వచ్ఛందసంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువ మంది తలకు గాయాలు కావడం వల్లే మృత్యువాత పడుతున్నారన్నారు. తలకు గాయం కాకుండా ఉండాలంటే ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ముఖ్యంగా మదనపల్లె నుంచి అంగళ్లు మధ్య ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ప్రజలు కూడా హెల్మెట్లు ధరించి వాహనాలపై వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఎరిసావల్లి, రామచంద్ర, కళా వెంకటరమణ, రమేష్ మోహన్ శివకుమార్ , ఎస్ఐలు గాయత్రి, శివకామిని, ఏపీఎస్యూఎఫ్ వ్యవస్థాపకుడు ప్రణయ్, చైతన్య ఆశ్రమ కార్యదర్శి కవిత, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

ది సర్వర్‌లెస్ రివిలేషన్‌పై అతిదో ఉపన్యాసం

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మాస్టర్‌ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు దిసర్వర్‌లెస్ రివిల్యూషన్‌పై అతిదో ఉపన్యాసం నిర్వహించారు. ముఖ్య అతిథి తిరుచిరాపల్లిలోని నేషనల్ ఇన్‌స్ట్యూట్‌ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వినయ్‌రాజు మాట్లాడుతూ మోనోలిప్స్, మైక్రో సర్వీసెస్, మోడ్రన్ ఆర్టిటెక్చరర్స్‌పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఒక వెబ్‌సైట్ పేజీని తయారుచేయుటకు మోనోలిప్స్ ఆర్టిటెక్చరర్స్ అవసరమని ఈ వెబ్‌పేజిని వివిధ మోటీల్స్ తయారు చేయుటకు మైక్రో సర్వీస్ ఆర్టికర్చర్ అవసరమన్నారు. ఈ టెక్నాజీపై మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు వీటిపై దృష్టి సారిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాదిపతి డాక్టర్ నవీన్‌కుమార్, కోఆర్డినేటర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

సిద్దవటం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పర్యటనను విజయవంతం చేయాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు అతికారి కృష్ణ తెలిపారు. మంత్రి సిద్దవటం రాక సందర్భంగా శనివారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రమైన సిద్దవటం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పురావస్తుశాఖ కోటను రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ సందర్శించనున్నారన్నారు. మంత్రి రానుండడంతో ఏర్పాట్లను ముమ్మరం చేశామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సిద్దవటం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సీనియర్ నాయకులు పుత్తా రామచంద్రయ్య, సర్పంచ్ ప్రతినిధి భవనాశి ఓబులయ్య, చలపాటి చంద్ర, విజయ్, గంజి సుబ్బరాయుడు, మహబూబ్‌బాషా (బాబి), గౌస్, మండల కూటమి నేతలు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళి

పెండ్లిమర్రి, డిసెంబరు 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందెల బాల ఓబయ్య పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి అమిత్‌షా పార్లమెంటులో అంబేద్కర్‌పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తక్షణమే ఆయన కేంద్ర మంత్రి పదవికి రాజానీమా చేసి దేశంలోని అంబేద్కర్ వారసులకు క్షమాపణ చెప్పాలన ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య మహిళా అధ్యక్షురాలు విజయ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి చిన్న రాజు, రమణ, దేవిపుత్రుడు, రామయ్య, వెంకట సుబ్బయ్య, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

పెండ్లిమర్రి, డిసెంబరు 21, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో రైతు సాధికార సంస్థ, వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ప్రచారంలో భాగంగా శుక్రవారం పిల్లలకు పనిచేసే చోట లైంగిక వేధింపులు, నిరోధక చట్టం, నిరంతర విద్య, బాల్య వివాహాలు, గృహ హింస తదితర వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా పిల్లలకు ప్రకృతి వ్యవసాయంపైన వ్యాసరచన, ఎస్సే రైటింగ్ నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్, మండల టీం లీడర్ సందీప్, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే బిజీ బిజీ

కలికిరి, డిసెంబరు 21, ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి శనివారం నగిరి పల్లెలో నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బిజీ బిజీగా గడిపారు. ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తన స్వగృహంలో అందుబాటులో ఉండడంతో నియోజకవర్గం నుంచి ప్రజలు తమ సమస్యలపై అధిక సంఖ్యలో నగిరిపల్లె చేరుకొని కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖాధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో పలువురు సమస్యలతో వచ్చిన ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎవరికి ఏ సమస్యలున్నా తమను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాబ్‌మేళాతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఆర్‌డీఏ సీడప్ మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆధ్వర్యంలో శనివారం కమలాపురం నగర పంచాయతీలో ఉన్న వెలుగు కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా వెలుగు ఏపీఎం గంగాధర్, సీడాప్ పీవో పృథ్వీరాజ్, కంపెనీ ప్రతినిధులు వినోద్‌కుమార్, నాగార్జున, శివరామి రెడ్డిలు విచ్చేశారు. వెలుగు ఏపీఎం మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఇలాంటి జాబ్ మేళాలు ప్రతి నెలా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 78 మంది హాజరయ్యారు. అలాగే 3 సంస్థల ప్రతినిధులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు, సీడప్ జేసీ ఓ సుబ్బలక్ష్మి, స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ సాంబశివ పాల్గొన్నారు.

27న విద్యుత్తు ఛార్జిల పెంపుపై నిరసన

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ఈనెల 27వ తేదీ విద్యుత్తు ఛార్జిల పెంపుపై నిరసన కార్యక్రమాన్న చేపట్టినట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరేన్ రామాంజులరెడ్డి తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జిలు 30 శాతం తగ్గిస్తానని ప్రజలను మోసం చేసినందుకు ననిరసనగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడతున్నామన్నారు. పెంచిన విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ స్థానిక పార్టీ కార్యాలయం నుంచి విద్యుత్తు కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నరేన్ కోరారు.

పోలీసు స్టేషన్‌లో వాహనాలు వేలం

ఓబులవారిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఓబులవారిపల్లి పోలీసు స్టేషన్‌లో ఉన్న పాత ఆరు ద్విచక్ర వాహనాలను రాజంపేట పట్టణానికి చెందిన జమీవల్లీ వేలం పాటలో రూ.48500కు దక్కించుకున్నారని రైల్వేకోడూరు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పోలీసు స్టేషన్‌లో ఉండి వివిధ వాహనాలు ప్రమాదాల వల్ల జరిగినవి తుప్పు పడుతుండడంతో వేలం వేసి ఆ నిధులను ప్రభుత్వానికి అప్పజెబుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్‌రావు, ఎస్సై మహేష్, ఏఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఖాదర్‌వల్లీ, ఓబులవారిపల్లె కానిస్టేబుల్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం వేడుకలు

పీలేరు డిసెంబరు 21 ప్రభాతవార్త :

షీ దివ్య యోగ విద్యాలయం నూతన బ్రాంచ్ కోటపల్లి రోడ్డులో శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కలిగించి ధ్యానం వలన కలిగే లాభాలను గురించి వివరించి విద్యార్థిని విద్యార్థులకు ధ్యానం చేయించడం జరిగింది అని షీ సంస్థ అధ్యక్షురాలు యోగ తెరపిస్ట్ డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు పత్రికా ముఖంగా తెలియజేశారు. స్థానిక వి.ఎస్.ఎన్ సిద్ధార్థ నుండి పాఠశాల యాజమాన్యం , విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటామో అదేవిధంగా డిసెంబర్ 21ని అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం చాలా హర్షనీయం అని శ్రీమతి పీవీఎస్ లక్ష్మి తెలియజేశారు. ధ్యానము ద్వారా విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి పెరగడమే కాక చదివిన అంశాలు మొత్తం జ్ఞాపకం ఉంచుకొని పరీక్షా సమయం లో అత్యధికంగా మార్కుల సాధించుటకు మాత్రమే కాక జీవితంలో వచ్చే వడిదుడుకులను తట్టుకొని నిలబడే మనోస్థైర్యాన్ని కూడా ధ్యానం అందిస్తుందని తెలియజేశారు పీలేరు పరిసర ప్రాంత ప్రజలకు యోగా రంగంలో విస్తృతంగా సేవలు అందిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు వి.ఎ.స్ఎన్ సిద్ధార్థ స్కూల్ విద్యార్థులకు ధ్యానాన్ని చేయించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. విద్యార్థులు తాము ధ్యానం చేయడం వలన కలిగిన అనుభవాలను అందరితో పంచుకోవడం జరిగింది. మొదటి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవమును విజయవంతం చేసినందుకు పాఠశాల సిబ్బందికి రాయల సుధాకర్ రాయలు ధన్యవాదాలు తెలియజేశారు.

అమిత్‌షాను తక్షణం బర్తరఫ్ చేయాలి

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్లో అనుచితంగా మాట్లాడిన కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షాను తక్షణం మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అమృత్ తేజ ఆధ్వర్యంలో శనివారం పీలేరు అంబేద్కర్ సర్కిల్ లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కుల మతోన్మాదం నశించాలని, అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం ఆయన్ను అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. బిజెపి మతోన్మాద చర్యలు పెచ్చుమీరాయని మండిపడ్డారు. పార్లమెంట్ లో అంబేద్కర్ ను అవమానించి నందుకు తక్షణం ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై కేంద్రం స్పందించకపోతే తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రధాని మోడీ సమర్థించడం సిగ్గుచేటని కూడా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్స్ కమిటీ చైర్మన్ గా జోగిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

పులివెందుల, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

కడప, కర్నూల్, అనంతపురం జిల్లాల పరిధిలోని హెచ్ ఎల్ సి ప్రాజెక్ట్స్ కమిటీ చైర్మన్ గా పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరుడు జోగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం అనంతపురంలో హెచ్ఎల్సి కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో మండలంలోని కసునూరు డిస్ట్రిబ్యూటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన జోగి రెడ్డిని ప్రాజెక్ట్స్ కమిటీ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈయనను కడప జిల్లాలోని 6 మంది డిస్ట్రిబ్యూటరీ చైర్మన్లు, అనంతపురం జిల్లాలోని 5 మంది డిస్ట్రిబ్యూటరీ చైర్మన్లు, కర్నూలు జిల్లాలోని ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ లు కలిసి జోగి రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జోగి రెడ్డి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. కాలువలను ఆధునీకరణ చేసి చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్టీసీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే నల్లారి

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త :

పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలోని ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ డిపో ఎన్ ఎం యు నూతన గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన యల్లెల రెడ్డిప్పరెడ్డి, యూనియన్ నాయకులు శనివారం కలికిరి నగిరి పల్లి ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డిని శాలువాలు, పూలమాలతో ఆర్టీసీ కార్మికులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లే డ్రైవర్, కండక్టర్లకు రోజుకు 150 రూపాయలు చొప్పున నైట్ అవుట్ అలవెన్స్ లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం జీ ఓ జారీ చేయడం జరిగిందని అన్నారు. దీనివల్ల ఆర్టీసి ఉద్యోగులకు నెలకు 4వేల నుండి 5 వేల వరకు అదనంగా ఆదాయం లభిస్తాయన్నారు అనంతరం యల్లెల రెడ్డప్పరెడ్డిని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించారు. రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలోని కార్మికులకు ఇండ్ల స్థలాలు మంజూరు విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ దృష్టికి తీసుకో వెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు రాష్ట్ర అసిస్టెంట్ కార్యదర్శి పి.వినోద్ బాబు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి ఎస్ ఎం రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు జి ప్రమీలమ్మ, పీలేరు డిపో అధ్యక్షులు సివి రమణ ఆర్టీసీ ఉద్యోగ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కెసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

ప్రొద్దుటూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలవనరుల శాఖ సాగునీటి వినియోగదారుల ప్రాజెక్ట్ కమిటి ఎన్నిక నంద్యాల కె.సి కెనాల్ కార్యాలయం నందు 14 మంది డిస్ట్రిబ్యూటరి చైర్మన్లు కలిసి కె.సి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులుగా బన్నూరు రామలింగారెడ్డిని, ఉపాధ్యక్షులుగా ద్వార్శల గురివిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కెసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డికి, ఉపాధ్యక్షులు ద్వార్శల గురివి రెడ్డికి మరియు 14 మంది డిస్ట్రిబ్యూటరి చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ రైతు సమస్యల మీద, కెనాల్ సమస్యలకు సంబంధించి త్వరితగతిన పనులు గుర్తించి యుద్ధ ప్రాతి పదికన అందరూ కలిసి సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య, నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, 14 మంది డిస్ట్రిబ్యూటరి కమిటి చైర్మన్లు,ప్రొద్దుటూరు నియోజక వర్గ రీ.ది కెనాల్ డిస్ట్రిబ్యూటరి కమిటి చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రా రెడ్డి, జలవనరుల శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

ఇమామ్, మోజన్ ల వేతనాల కొనసాగింపు హర్షణీయం

బద్వేలు అర్బన్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త);

మశీదు ఇమామ్, మోజన్ లకు అందచేస్తున్న వేతనాలను కొనసాగిస్తూ ప్రభుత్వం జీఓ జారీచేయడం హర్షణీయమని తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇమామ్, మోజన్ లకు గౌరవ వేతనాలను కొనసాగిస్తూ జీఓ జారీచేయడం హర్షణీయమన్నారు. చంద్రబాబు నాయుడు ముస్లింల పక్షపాతి అని, ఇమామ్ , మోజన్ లకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటి సారి వేతనాలను అందచేసిన ఘనత టిడిపి ప్రభత్వానికి మాత్రమే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముస్లిం లకు అన్యాయం జరిగిందన్నారు.దుల్హన్, తోఫా, మైనార్టీ కార్పొరేషన్ ఋణాలు తదితర పథకాలు అటకెక్కాయన్నారు. చంద్రన్న హయాంలో ముస్లింలు తిరిగి అభివృద్ధి పథంలో పయనిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో సిరిగిరిపల్లె ముస్తఫా, మహబూబ్ బాషా, రఫి, మహ్మద్ రఫీ, సత్తార్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగుస్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం క్రిస్మస్ వేడుకలను వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను స్కూల్‌లో ఎంతో అట్టహాసంగా జరిపారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ చెట్టు అలంకరణ, పశువుల పాక ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లీనాకుమారి ప్రార్థనలతో కార్యక్రమాన్ని ప్రారంభించి అందరిని అలరింపచేశారు. చిన్నారులు కలసి జింగిల్ బెల్స్‌పాటలకు నృత్యం చేశారు. చివరగా కేక్‌కట్‌చేసి పంపిపెట్టారు. ఈకార్యక్రమంలో వార్డెన్ స్వీటి, సోషల్‌వర్కర్ గీత, వెలుగు సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

బికెపల్లిలో పెట్రేగుతున్న భూకబ్జాదారులు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని బికెపల్లి వైఎస్ఆర్ కాలనీలో భూకబ్జాదారు పెట్రేగుతున్నారు. ఖాళీ స్థలం కనపడితే రాత్రికి రాత్రే కబ్జా చేస్తున్నారు. భారీగా భూ కబ్జాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు సర్వత్రా వినపడుతున్నాయి. బికెపల్లి కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలకు ధరలు పెరగడంతో భూ ఆక్రమణ దారులు ఎక్కడిపడితే అక్కడ కబ్జాలకు పాల్పడుతున్నారు. హౌసింగ్ లేవుట్‌లో ఖాళీ స్థలాలు ఉన్నా యదేచ్ఛగా ఆక్రమిస్తూ లక్షలాది రుపాయలకు విక్రయాలు జరుపుతున్నారు. ప్రధానంగా బికెపల్లిలోని 548, 440 సర్వే నెంబర్లలో భూములు ఇష్టానుసారంగా ఆక్రమించి జేసిబిలతో చదును చేసి ప్లాట్లు చేసి లక్షలాదిరుపాయలకు విక్రయాలు జరుపుతున్నారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాలంటూ సూచికబోర్డులు ఏర్పాటు చేసిన ప్రయోజనం లేకుండా పోతోంది. రాత్రికి రాత్రే పునాదులు వేస్తూ తాత్కాళిక షెడ్లు వేస్తూ విక్రయాలు జరుపుతున్నారు. సుమారు 250నుంచి 350 పునాదులు ఉన్న ప్లాట్లు విక్రయాలు జరిపినట్లు స్థానికులు బహిరంగం చెబుతున్నారు. ఒక్కొక్క ప్లాటు రూ.4నుంచి 5లక్షల వరకు విక్రయించినట్లు తెలిసింది. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించిన బికెపల్లిలో ఆక్రమణలకు గురైన స్థలాలను కాపాడాల్సిందిగా పలువురు కోరుతున్నారు. గతంలో రాజకీయ నాయకులు పేర్లు చెప్పి కోళ్లగా పునాదులు ఉన్న ప్లాట్లు విక్రయించారని పలువురు చెబుతున్నారు. అధికారులను సైతం లెక్కచేయకుండా భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై తహశీల్దార్‌ను వివరణకోరగా భూ కబ్జాదారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

లింక్‌డ్ ఇన్‌పై అవగాహన సదస్సు

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో లింక్‌డ్ ఇన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. పేస్ అకాడమి వారిచే నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో ట్రైనర్ సాయిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు లింక్‌డ్ ఇన్ ప్రయోజనాలు, లింక్‌డ్ ఇన్ వాడకం వల్ల విద్యార్థులు వారి కెరియర్‌లో ఎలా అభివృద్ధి చెందవచ్చునోనని వివరించారు. వివిధ కంపెనీల్లో జాబ్స్ ఉన్నాయాలేదా అని పరిశీంచాలని విద్యార్థుల నపుణ్యాల గురించి ఈలింక్ ఎంతగానో తోడ్పడుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పేస్ అకాడమి వారి సహకారంతో లింక్‌డ్ఇన్ సంస్థ ఆరునెలలు పాటు పూర్తి ఉచితంగా కల్పిస్తున్నట్లు ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేదార్‌గౌరవ్ తెలిపారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ బి.రమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌళిక వసతులను పరిశీలించిన ఎంపిడిఓ

రామసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

మండలంలోని చెంబకూరు పంచాయితీలోని సిసిరోడ్లు, మురుగునీటి కాలువ నిర్మాణాలను శనివారం ఎంపిడిఓ భానుప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గృహనిర్మాణలను త్వరిగతిన పూర్తి చేయాలని హౌసింగ్ డిఈకి సూచించారు. ఇందులో భాగంగానే చెంగకూరులోని సిసిరోడ్లును పనును పరిశీలించిన ఎంపిడిఓ భానుప్రసాద్ ఏపిఓ గౌరీశంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మెరుగైన సమాజం

సంబేపల్లి డిసెంబరు 21, ప్రభాతవార్త:

ధ్యానంతో ఆరోగ్యవంతమైన, మెరుగైన సమాజం ఏర్పడుతుందని హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్ ప్రతిభారెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభా రెడ్డి మాట్లాడుతూ ధ్యానంతో మానసిక, శారీరక ఆరోగ్యం సమకూరుతుందన్నారు. జీవితంలో, సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు, హింస, క్షీణిస్తున్న మానవ సంబంధాలు వంటి ఎన్నో సమస్యలకు ధ్యానం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు శంకరయ్య, ఉమాదేవి, సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గోకులం నిర్మాణాలు కూటమి ప్రభుత్వ విజయం

తంబళ్లపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

నేటి కూటమి ప్రభుత్వం పాడి రైతుల పశువుల కోసం నిర్మించిన గోకులాలు మా కూటమి ప్రభుత్వం విజయమని మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి కొనియాడారు. శనివారం తంబళ్లపల్లె మండలంలో మాజీ జడ్పీటీసీ రామచంద్ర నిర్మించిన తొలి గోకులం షెడ్డును ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో మండలంలోని గోకులం లబ్దిదారులు యుద్ధ ప్రాతిపదికన గోకులాలు నిర్మించుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, టీడీపీ మహిళా నేత సిద్దమ్మ, టీడీపీ నాయకుడు ధనశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించుకోవ

రెవిన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ

డిటితో తహసిల్దార్ సమన్వయం... ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త ః

మండలంలో నెలకొన్న వివిధ రకాల రెవిన్యూ సమస్యల పరిష్కరించుకోవడానికి రైతులు, ప్రజలు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపడంలో పీలేరు మండల రెవెన్యూ అధికారుల్లో కదలిక వచ్చింది. ప్రజలు, రైతుల నుండి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వాటి శాశ్వత పరిష్కారానికి అధికారులు అడుగులేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. తహసిల్దార్ భీమేశ్వరరావు డిటి రెడ్డప్పరెడ్డితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. సమస్యల పరిష్కరించడంలో డిటి రెడ్డెప్ప రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారు. రెడ్డెప్పరెడ్డి గతంలో పీలేరు తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, ఆర్ఐగా పనిచేసిన అనుభవం ఉంది. దీంతో ఆయనకు మండల రెవెన్యూ సమస్యలు వాటి పరిష్కారం పైన పూర్తిగా పట్టు సాధించారనే, కారణంతోనే తహసిల్దార్ భీమేశ్వరరావు సమస్యలు పరిష్కరించడంలో డిటీ రెడ్డెప్పరెడ్డిని రంగంలోకి దింపుతున్నారు. రెవిన్యూ సమస్యలతో ఒక రైతు కూడా ఇబ్బంది పడకూడదని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రెవిన్యూ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందుకోసం పీలేరు రెవిన్యూ అధికారులు కూడా కష్టపడుతున్నారు. ఈ సమస్యల పరిష్కరించడంలో డిప్యూటీ తహసిల్దార్ రెడ్డెప్పరెడ్డి అర్జీలు పెట్టుకున్నా రైతులను తహసిల్దార్ కార్యాలయానికి పిలిపించి వాటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రైతులతో మాట్లాడుతూ కక్ష దారులు ఇరువురిని సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నారు రైతులు కూడా డిటి రెడ్డెప్పరెడ్డిని చెప్పినట్టు ఒకరిపై ఒకరు కక్షల పెంచుకోకుండా, కోర్టు చుట్టూ తిరగకుండా భూ సమస్యలను పరిష్కరించుకునే పనిలో పడ్డారు. ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ వారసుల మధ్య ఏకాభిప్రాయం ఉంటేనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని డిప్యూటీ తహసిల్దార్ డి టీ రెడ్డెప్ప రెడ్డి రైతులతో చెబుతున్నారు. సెప్టెంబర్‌లో బాధ్యతలు తీసుకున్న డీటీ రెడ్డెప్పరెడ్డి రెవెన్యూ సమస్యలపై సామాన్య ప్రజల సాధక బాధలను గుర్తించి ఎన్నో సంవత్సరాలుగా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను సైతం పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్న విషయం హర్షించదగ్గ విషయమే అయితే ఇప్పటికే పీలేరు మండల పరిధిలోని 210 కేసులు వాటికి ఇప్పటికే హైకోర్టులో 15 కేసులకు కౌంటర్ కూడా దాఖలు చేశామని ఆయన తెలిపారు గతంలో పనిచేసిన అనుభవంతో మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీసులో క్యాంపు క్లర్కుగా 2017 వ సంవత్సరము నుండి పనిచేసిన అనుభవంతో సులభతరం అవుతున్నట్లు కోర్టు వ్యవహారాల బాధ్యతలను ఆయనకే అప్పచెప్పినట్లు కూడా తెలుస్తుంది గత సంవత్సరాలుగా సామాన్య రైతులు కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి వేసారుతున్న సమయంలో డిప్యూటీ తాసిల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న డి.టీ రెడ్డెప్పరెడ్డి చొరవతో పరిష్కారం అవుతుండటంతో స్థానికులు రైతులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కోణంలోనే రైతులు కూడా రెవిన్యూ అధికారులకు సహకరించి పంతాలకు పట్టింపులకు పోకుండా భూ సమస్యలను పరిష్కరించుకుంటున్నారు ఇదే విషయం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గ్రహించి డిప్యూటీ తహసిల్దార్ రెడ్డెప్ప రెడ్డికి పూర్తి స్వేచ్ఛనిచ్చినట్టు తెలుస్తోంది సమస్యల పరిష్కరించడంలో డిప్యూటీ తహసిల్దార్ రెడ్డెప్ప రెడ్డి సహకారం అభినందనీయమని తహసిల్దార్ భీమేశ్వరరావు అభినందిస్తున్నారు.

బావితరాలకు భవిష్యత్తు ప్రకృతి సేద్యం

చిన్నమండెం డిసెంబర్ 21 ప్రభాతవార్త:

భావితరాలకు భవిష్యత్తు ప్రకృతి వ్యవసాయం అని మల్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డెన్న పేర్కొన్నారు. శనివారం హెచ్ యం అధ్వర్యంలో పాటశాలలో విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం, లైంగిక సమానత్వంపై, ఆవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మండల టీమ్ లీడర్ చందు రెడ్డి కృత్రిమ ఎరువులు,పురుగు మందులతో పండించిన పంటలు ప్రజలకు అనారోగ్యం కల్పిస్తాయయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టానని తెలిపారు. పాటశాల జీవశాస్త్ర ఉపాదయుడు రమణయ్య లింగాసమానత్వం అవశ్యకత భ్రూణ హత్యల గురించి వివరించారు. ఈ విషయాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బహుమతులు పంపిణీ చేశారు. చంద్రశేఖర్,రామచంద్రుడు విద్యార్థులు పాల్గొన్నారు.

వెలుగు సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు

చిన్నమండెం డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండలలోని వెలుగు సమాఖ్యలో శనివారం అగర్వాల్ కంటి హాస్పిటల్ రాయచోటి వారి అధ్వర్యంలో 52 మంది మహిళలకు మరియు వెలుగు సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వీరాంజనేయులు, మహమ్మద్ అఫ్నాస్, ఏపియం రెడ్డేమ్మ. సీసీలు అంజనీదేవి, డెడ్డన్న, నాగరాజ, సుధామని, వెంకటలక్ష్మి పాల్గొనడం జరిగింది. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన అగర్ వాల్ ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్య హైస్కూల్‌లో ధ్యాన కార్యక్రమం

వేంపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :

శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రజాపతి బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వేంపల్లిలోని శ్రీ చైతన్య హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హై స్కూల్ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి, ప్రజాపిత బ్రహ్మకుమారి ప్రతినిధులు విజయ, త్రివేణి, సౌమ్య, తదితరులు హాజరై, ధ్యానానికి సంబంధించిన ఆవశ్యకత, జీవనంపై ధ్యానం చేసే ప్రభావం వంటి అంశాలను తెలియజేసి ధ్యాన పద్ధతులను ప్రదర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆచరణ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ మానసిక ప్రశాంతతను సాధించేందుకు ధ్యానం ఎంతో కీలకమని, విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ రోజువారీ జీవితంలో ధ్యానాన్ని ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సందర్శకులు ధ్యానంపై తమ ఆసక్తిని వ్యక్తం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పేదలకు అన్నదానము, దుప్పట్లు పంపిణీ

కడప కార్పొరేషన్ డిసెంబరు 21 ప్రభాతవార్త:

తిరుమల టింబర్ డిపో వ్యవస్థాపకులు కంచి వెంకటసుబ్బయ్య 8 వ వర్ధంతి సందర్భంగా శనివారం శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కడప సబ్ జైల్ సమీపంలో గల శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ తిరుమల టింబర్ డిపో వ్యవస్థాపకులు కీ శే. శ్రీకంచి వెంకట సుబ్బయ్య సేవ చేశారని, పదిమందికి ఉపయోగ కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. సేవ కార్యక్రమానికి సహకరించిన శ్రీతిరుమల టింబర్ డిపో అధి నేత శ్రీకంచి గోపికృష్ణ, శ్రీ సూర్య డెవలపర్స్ (హైదరాబాద్) అధినేత శ్రీ కంచి సురేంద్రనాథ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి కృష్ణారెడ్డి, డి సుబ్బరాయుడు, పొన్నూలు శివశంకర్, ప్రసాదు, శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

క్రీడల్లో శ్రీ చైతన్య విద్యార్థుల జయకేతనం

వేంపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :

శనివారం కడపలో శివ సాయి గ్రూప్ వేదాస్ ఇన్స్టిట్యూషన్ వారు నిర్వహించిన వేదాస్ ఉత్సవం 2024, 25 డిస్ట్రిక్ట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. జూనియర్ బాలుర విభాగంలో ఖోఖోలో మొదటి బహుమతిని గెలుచుకొని పాఠశాల గౌరవాన్ని పెంచారు. అదేవిధంగా, సీనియర్ విభాగంలో వాలీబాల్‌లో విద్యార్థులు రెండవ బహుమతిని సాధించి తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారు. విద్యార్థుల విజయానికి పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ .. కడప జిల్లాలోని అనేక పాఠశాలలు ఈ పోటీలలో పాల్గొనగా ఈ విజయాలు మా శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థుల క్రీడా ప్రావీణ్యానికి చక్కని ఉదాహరణగా నిలిచాయని తెలిపారు. ఈ విజయానికి క్రీడా ఉపాధ్యాయుల మార్గదర్శనం, విద్యార్థుల కఠిన శ్రమ కారణమని తెలుపుతూ వారిని అభినందిచారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

పులివెందుల రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త :

లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలోని మహాత్మా గాంధీ పాఠశాలలో శ్రీనివాసా రామానుజన్ జన్మదిన సందర్భంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో కొన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు . ఈ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను జడ్పీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, రామ్మోహన్ రెడ్డి, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ మహేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివితే గొప్ప ప్రయోజకుడు మెదడు చురుకుదనం కోసం ఆటల పోటీలలో కూడా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చిన్న హరికుమార్, మహాత్మా గాంధీ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రెవిన్యూ సదస్సులో 73 అర్జీలు

సుండుపల్లి, డిసెంబర్ 21,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సచివాలయం 11 ఈడిగపల్లెనందు శనివారం స్పెషల్ ఆఫీసర్ జయరాముడు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రతి రైతు తమ సమస్యలు అర్జీల ద్వార తెలుపు కొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతు దీర్ఘకాలికంగా ఉన్న రైతు సమస్యలు రెవిన్యూ సదస్సు ద్వారానే పరిస్కారము అవుతాయన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న మాట్లాడుతు 73 అర్జీలు వచ్చాయని భూ సమస్య అర్జీలు 63,రేషన్ కార్డులకు 5 అర్జీలు, ఇంటిపట్టాలకు 5 అర్జీలువచ్చాయని రైతులు సమర్పించినటువంటి అర్జీలను తొందరగా పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమలో స్పెషల్ ఆఫీసర్ జయరాముడు, డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న, ఎఈఈ నాగేంద్ర నాయక్, విఆర్ఒ వెంకటరమణ, టిడిపి నాయకుడు ప్రసాద్ రాజు, సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు గణిత దినోత్సవం

రాజంపేట అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాజంపేట రాజు హై స్కూల్ లో ముందస్తు జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి రాజు విద్యాసంస్థల సీఈవో జి రఘురామరాజు,హెడ్ మాస్టర్ వీ.మోహన్‌రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఎస్ఎండీ. హాబీబ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణితం కు సంబంధించి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా గణితంపై మక్కువ చూపితే గణితం సులువుగా అర్థం అవుతుందని తెలిపారు. విశ్లేషణాత్మకంగా గణితం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. గణితంలో ప్రావీణ్యం సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. మానవ జీవితంలో గణితం ఒక భాగమని, గణితం లేని జీవితాన్ని ఊహించుకోలేమన్నారు. అందువల్ల విద్యార్థులు విద్యార్థి దశ నుంచే గనితంపై పట్టు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గణితం ఉపాధ్యాయులు బాల గంగాధర్ నాయుడు, అంకయ్య, జయప్రకాష్, వెంకటేష్, జీ.లక్ష్మి, సునీల్‌కుమార్‌రెడ్డి, సుప్రియ పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్లో గణిత ప్రదర్శన

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

స్థానిక గీతాంజలి హై స్కూల్‌లో శనివారం శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ గణిత సూత్రాలను నేర్చుకుంటే సులభంగా చేయవచ్చన్నారు. శ్రీనివాస రామానుజన్ గణితంకు చేసిన సేవలను వివరించారు. విద్యార్థులు రూపొందించిన గణిత నమూనాలు, త్రికోణమితి, చతుర్భుజాలు, సంఖ్యాశాస్త్రం, బీజగణితాలు తదితర నమూనాల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రేయారెడ్డి, హెడ్మాస్టర్ సూర్యకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేనా

యర్రగుంట్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త

శనివారం చిలమకూరు గ్రామ సచివాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ప్రజలనుండి సమస్యలు రావడంతో పాటు సమస్యలు పరిష్కారం అయ్యేనా అంటూ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామ సభలు అంటూ సమస్యలు తీసుకొచ్చిన ఇంతవరకు సమస్యలు పూర్తి చేయకుండానే, రెవిన్యూ సదస్సులని ఏర్పాటు చేయటంతో ఏ సమస్యకు పూర్తిగా పరిష్కారం కాలేదంటూ ప్రజలు వాపోయారు. అందులోనూ మా భూములకు మేము మళ్ళీ చలానాలు కట్టి మళ్లీ చేయించుకోవడం ఏమిటంటూ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కారం కానీ సదస్సులు ఎన్ని పెడితే ఏమి లాభం అంటూ సచివాలయం ఎదుట వాపోయారు.

అసాంఘికాలను పెంచి పోషించింది వైసీపీనే

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి, రామకృష్ణ, రిటైర్డ్ ఎస్ఐ శంకర్ శనివారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవద్దాల హరిశ్చంద్రుడు బంగారు మునిరెడ్డి కొత్తపల్లి పంచాయతీ సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డిపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా వుందని విమర్శించారు. నీతికి నిజాయితీకి మారుపేరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. అసాంఘిక కార్యకలాపాలను పెంచి పోషించింది వైసిపినే అని విమర్శించారు. అవినీతిని కంట్రోల్ చేసే వ్యక్తి వరదరాజులరెడ్డి అన్నారు. ఎవరైనా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్యాయాలు, అక్రమాలు చేస్తున్నారని తెలిపారా అని ప్రశ్నించారు. వరదను పట్టుకొని అవినీతి పరుడు అనటం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బంగారు రెడ్డి అవాస్తవాలు పలకటం మానుకోవాలని హితువు పలికారు.

అమిత్ షా క్షమాపణ చెప్పాలి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీకో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా శనివారం స్థానిక ఇస్లాంపూరం వీధిలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఈస్ వాయిస్ అఫ్‌ది వాయిసెలెస్ అని వివరించారు. అంబేద్కర్‌ని అవమానించడం చాలా బాధాకరమని, తనను ఎంతగానో కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలు చింతించాల్సిన విషయమన్నారు. కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా బీజేపీని ప్రశ్నించాలన్నా, బీజేపీ చేసే తప్పులను ఎండకట్టాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. రాబోవు రోజుల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలందరికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

గణిత మాంత్రికుడికి ఘననివాలి

చిన్నమండెం డిసెంబర్ 21 ప్రభాతవార్త :

మండలంలోని మోడల్ స్కూల్లో శనివారం గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజంకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరసింహులు రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నవయ్సులోనే అపరిష్యత గణిత సమస్యలను అవలీలగా సాధించి ప్రపంచ గణిత శాస్త్రములో పేరు పొందిన భారత గణిత మేధావి అని కొనియాడారు. ఆయన జన్మ దినాన్ని గణిత దినోత్సవంగా జరుపు కొంటున్నామన్నరు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శివరామకృష్ణ అసిఫ్, యన్ యస్ యస్ పి ఓ నవీన్ కుమార్, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ఇంటర్నేషనల్ మెడిటేషన్ డే వేడుకలు

ప్రొద్దుటూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌతమి మహిళం ఇంజరీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ మెడిటేషన్ డే సుఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ పి బాబుల్ రెడ్డి, రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల చైర్మెన్ ఎం లక్ష్మి కాంతమ్మ అనురాధ గారు, జయలక్ష్మి, రమణా రెడ్డి మరియు శ్రీమతి ఎం లాలాకుమారి గారు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో బాబుల్ రెడ్డి మాట్లాడుతూ మెడిటేషన్ అనేది ప్రస్తుత కాలంలో మానవాళి మనుగడకు, ఆరోగ్యానికి సంబంధించి ఆయుధం లాంటిది అని పేర్కొన్నారు. అలాగే ధ్యానం మనస్సుకు విశ్రాంత తనిస్తుందని, హృదయం నుండి మనసుకు ఎంతో మార్పు జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు భావోద్వేగాలు, భయాన్ని, కోపాన్ని నియంత్రిస్తుందని తెలిపారు. అలాగే ప్రతిరోజు ధ్యానం చేయడం వలన కాన్ఫిడెన్స్ పెరిగి, ఆరోగ్యంగా ఉంటారని తెలియచేశారు. పోటీ పరీక్షలలో ఇంటర్వ్యూ లాంటి వాటిని ఎదుర్కోని విజయం సాధించడంలో ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్య క్రమునికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రం రెడ్డి, కో డైరెక్టర్ శైలూష, వివిధ విభాగ అధిపతులు ప్రకాష్ రావు, జాబీర్, ఆలి, విజయమ్మ, అధ్యాపక, అధ్యాపకేత సిబ్బంది మరియు విదానిర్థినిలు పాల్గొన్నారు.

యానాది కాలనీ సర్వే చేసి హద్దులు చూపించాలి

యర్రగుంట్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిలమకూరు గ్రామం యానాదుల కాలనీ ఇండ్ల స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ డిమాండ్ చేశారు శనివారం చిలమకూరు రెవెన్యూ సదస్సులో యానాది కాలనీ వాసులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం డిప్యూటీ తాసిల్దారుకు సమర్పించారు. యానాది కాలనీ వాసులకు ఎటువంటి సంబంధం లేకపోయినా నలభై సంవత్సరాల క్రితమే ప్రభుత్వం రెవిన్యూ అధికారులు పట్టాలు పంపిణీ చేశారు. పక్కా గృహాలు నిర్మించుకున్నారు. ఆ ఇండ్లకు లెట్రిన్లు బాత్రూములు కట్టుకుండా నిలిపివేశారు. ఆ భూములు రెవెన్యూ చట్ట ప్రకారం చుక్కల భూములు 12 సంవత్సరాలు సాగులో ఉండాలి నిబంధనలు ఉన్నాయి. వాటి ఉల్లంఘించి సాగులో లేకుండా పంటలు వేయకుండానే గత తాసిల్దార్లు డాట్ ల్యాండ్ 22బ్ కింద రిజిస్ట్రేషన్ అనుమతించడం సరైనది కాదన్నారు. వెంటనే ఆ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యానాది కాలనీవాసులు సుబ్బరాయుడు తిరుమలయ్య వెంకటేష్ సరస్వతి గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలో గత మూడేళ్లుగా టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పేదల పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించడానికి తన శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కొత్తపల్లె అభివృద్ధిని అడ్డుకుంది రాచమల్లు

ప్రొద్దుటూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

కొత్తపల్లె పంచాయతీలో అభివృద్ధిని అడ్డుకుంది మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అని కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి విమర్శించారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తనపై చేసిన అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనిరెడ్డి మాట్లాడుతూ బంగారు రెడ్డి తనపై అవినీతి ఆరోపణలు చేస్తూ అందులో ఎమ్మెల్యే వరదకు అవినీతి సొమ్ములో భాగం ఉందని ఆరోపించడం సరికాదన్నారు. రానున్న రోజులలో వైసీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు, వైస్ చైర్మన్ బంగారు రెడ్డిలు చేసిన అవినీతిని నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి వైయస్ మహమూద్ గౌస్ టిడిపి నాయకులు పొట్టు లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు

ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సేవలు

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త ః

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) అందిస్తున్న కార్గో డోర్ డెలివరీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. కార్గో ఇంటింటి సేవల మాసోత్సవ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన స్థానిక ఆర్టీసీ బస్టాండుకు వచ్చే బస్సుల్లో ఆర్టీసీ కార్గో సేవల గురించి ప్రయాణికులకు వివరించారు. ఆర్టీసీ కార్గో ద్వారా అతి తక్కువ ఖర్చుతో 24 గంటల లోపు వారి వారి చిరునామాలకు చేర వేసుకునే సౌకర్యాన్ని పీలేరు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే తమ విలువైన సమయం, డబ్బు వృధా కాకుండా పార్సెల్సు, కొరియర్ కవర్లు ఆర్టీసీ కార్గో ద్వారా పంపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎం వెంట పీలేరు బస్ స్టేషన్ మేన

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

రాజంపేట అర్బన్, డిసెంబర్ 21,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మొదటి ధ్యాన దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శ్రీ సరస్వతీ యోగా పిరమిడ్ ధ్యాన మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ సభ్యులు ధ్యాన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి రమణరాజు మాట్లాడుతూ ధ్యానం,ఆరోగ్య, మానసిక ఉల్లాసం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పరిసర ప్రాంతాలలో గత 25 సంవత్సరాలుగా ధ్యాన ప్రచారం నిర్వహిస్తూ ఎన్నో ధ్యాన కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తున్న రాజంపేట పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ అధ్యక్షులు మద్దిపట్ల ఆంజనేయులు నాయుడుని కమిటీ సభ్యులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పద్మావతమ్మ, కోశాధికారి పులి వెంకట నాగరాజ, కమిటీ సభ్యులు అన్నపూర్ణమ్మ, క్రిష్ణవేణి, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ పార్థసారథి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుండి ఈశ్వరీదేవి ఆరాధనా మహోత్సవాలు

మఠాధిపతులు. శ్రీ వీర శివకుమార్ స్వామి

బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 21,ప్రభాతవార్త:

జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మనమరాలు జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి ఆరాధనా మహోత్సవాలు నేటి నుండి 27 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా దేవస్థాన మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈఓ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి అమ్మవారి ఆరాధనా మహోత్సవాలుకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి నట్లు ఆయన తెలిపారు. ఆదివారం మార్గశిర బహుళ సప్తమి నాడు రాత్రి కలశోత్సవం, 23 వ తేదీ సోమవారం మార్గశిర బహుళ అష్టమి రోజు అశ్వవాహన ఉత్సవము, రాత్రికి హంస వాహన ఉత్సవము, జరుగును. జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి సజీవ సమాధి నిష్ట వహించిన సుదినం రోజున వేలాది మంది భక్తజన సందోహం మధ్య 24 వ తేదీ మంగళవారం మార్గశిర బహుళ నవమి రోజున ఉదయం సామూహిక కుంకుమార్చనలు, శాంతి హోమము,మధ్యాహ్నము దీక్షాలంకరణ ఉత్సవము, కలశ పూజ దేవత ఆవాహనము,సాయంకాలం అమ్మవారికి తులాభారం, రాత్రికి సింహవాహన గ్రామోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవ, ఊయల సేవా జరుగును. 25 వ తేదీ బుధవారం మార్గశిర బహుళ దశమి రోజున పుష్ప రథోత్సవం,కొలాటములు. 26 వ తేదీ గురువారం మార్గశిర బహుళ ఏకాదశి రోజున పూర్వపు మఠాధిపతులు పూజ్య శ్రీ వీరబ్రహ్మయ్య చార్య స్వాములవారి ఆరాధన. 27 వ తేదీ శుక్రవారం మార్గశిర బహుళ ద్వాదశి రోజున మహా ప్రసాద వినియోగము జరుగును, పై ఉత్సవాలు అన్ని దాతల సహకారంతో జరుగును. కాబట్టి అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు ఈ ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ ఓ జగన్ మోహన్ రెడ్డి భక్తులకు తెలిపారు.

క్రీడల వల్ల ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

కొర్రపాడు రోడ్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2024 బాలుర జిల్లా స్థాయి ఆటల పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు డిఎస్పి భక్తవత్సలం, రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి భక్తవత్సలం మాట్లాడుతూ క్రీడల వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. వ్యక్తిగత విభాగంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రొద్దుటూరు కళాశాల ఓవరాల్ ఛాంపియన్ గా మరియు క్రీడల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా లయోలా పాలిటెక్నిక్ పులివెందుల విద్యార్థులు సాధించారని ప్రిన్సిపల్ జింక అశోక్ బాబు తెలియజేశారు.

మైన్స్ రెస్క్యూ టీంకు రెండు బహుమతులు

పులివెందుల రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

ఝార్ఖండ్ రాష్ట్రం ధన్బాద్ నగరం డి.జి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత 53 వ మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ లో మొత్తం 19 మైనింగ్ కంపెనీల నుండి మొత్తం 33 జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీలలో యు. సి. ఐ. ఎల్ తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం కూడా పాల్గొనడం జరిగింది.ఈ పోటీలలో తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం మొత్తం రెండు బహుమతులు సాధించినది. మొదటి బహుమతి రెస్క్యూ మరియు రికవరీ విభాగములో లభించగా, రెండవ బహుమతి ఓవరాల్ విభాగం లో 3 వ అత్యుత్తమ జట్టుగా నిలిచి బహుమతి సాధించినది. తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ త చేతుల మీదుగా బహుమతి అందుకుంది.టీమ్ సభ్యులు రెస్క్యూ రూమ్ ఇన్చార్జి బి.విజయ నాయక్, ఎం.శ్రీనివాసుల రెడ్డి(కోచ్), కె.భాస్కర్ (కెప్టెన్),మరియు ఇతర సభ్యులసి.శివానంద రెడ్డి, టి.ఎ తేష్, కె.శ్రవణ్,వై.శివరామిరెడ్డి,గురుమోహన్ రెడ్డి, కొప్పల అనిల్, ఓ.ఖాజా మరియు ఐ. ఎస్. ఓ.హెడ్ డాక్టర్ కె.కమలాకర్ రావు గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది .తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం ను జనరల్ మేనేజర్ ఎం.ఎస్.రావు, డి.జి.ఎం సుమన్ సర్కార్,ఐ.ఎస్.ఓ హెడ్ డాక్టర్ కె.కమలాకర్ రావు,తుమ్మలపల్లి మైన్ ఏజెంట్ కిషోర్ భగత్,మైన్ మేనేజర్ బి.శ్రీను, ,ఝుదుగూడ మైన్ మేనేజర్ శేఖరం బాబు,తుమ్మలపల్లి మైన్ సేఫ్టీ ఆఫీసర్ కె.వి.మోహన్ రెడ్డి,భద్రదాస్, కె.గౌతమ్, వాసుదేవ రెడ్డి మరియు ఇతర అధికారులు అభినందించారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

దువ్వూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో 5రోజుల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. కడపకు చెందిన గోపాలకృష్ణయ్య, దువ్వూరుకు చెందిన వెంకట సుబ్బయ్య నాయుడు, అబ్దుల్ హబీజ్‌లు కలిసి 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని భార్య సుమలతకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అభివృద్ధిని అడ్డుకునే వైసిపి నేతలూ ఖబర్దార్

రాజంపేట అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

జగన్ హయంలో గ్రామాల్లో పిడికెడు మట్టి వేసి పనులు చేపట్లేదని , నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు జరుగుతుంటే అడ్డుకొంటున్నారని ఖబర్దార్ అని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు హెచ్చరించారు. శనివారం కూచివారిపల్లె గ్రామపంచాయతీ డి.బి.ఎన్‌పల్లెలో అట్టహాసంగా పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 25 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతూ అరాచకాలకు పాల్పడితే జైలు పాలు అవుతారని హెచ్చరించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు వైసీపీ నాయకులకు ప్రజల కష్టాలు కనిపించలేదని, అభివృద్ధి పక్కన పెట్టారని అందుకే ప్రజలు ప్రతిపక్షహోదా కూడా తగ్గకుండా చేశారని, ప్రజల్లోకి వెళ్లే అర్హత కూడా లేకుండా చేశారని మండి పడ్డారు. రాజంపేటలో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డిఈఈ శ్రీనివాసులు , ఏఈ రమణ, మండల క్షత్రియ సంఘం రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, పంచాయతీ సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ చప్పలి ఖాదర్ బీ, కమ్మ సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు, యూనిట్ ఇంచార్జ్ ముల్లగురు సుబ్రమణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు నాయుడు,ఉప సర్పంచ్ మల్లికార్జున నాయుడు,టెక్స మో మల్లికార్జున నాయుడు, యూనిట్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్ నాయుడు,ధరూరి చైతన్య నాయుడు, దాసరి కళాధర్,కమ్మ సంఘం ఉపాధ్యక్షులు నవీన్ నాయుడు,, పోతుగుంట జయరాం నాయుడు,మేడికొండు రవికుమార్ నాయుడు,ఎస్ సుబ్బరాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూ బకర్,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పరశురాం నాయుడు,మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆవులపల్లెలో వైసిపి టిడిపి నాయకుల ఘర్షణ

మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 21 ప్రభాతవార్త.

తమ పొలంలో ఏర్పాటు చేయవద్దన్న టిడిపి నేతపై వైసీపీ నాయకుల రాళ్లు, కర్రలతో ముకుమ్మడిగా దాడి చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మదనపల్లె మండలంలోని మాలెపాడు పంచాయతి, ఆవులపల్లి సమీపంలోని నలరాజుగానిపల్లెలో శుక్రవారం రాత్రి టిడిపి నాయకుడి పై వైసిపి నాయకులు దాడి చేసి గాయపరచారు. గ్రామానికి చెందిన టీడీపీ నేత రమేష్ వ్యవసాయ పొలంలో వైసిపి అధినేత వైయస్ జగన్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి శనివారం జన్మదిన వేడుకలకు వైసిపి నేతలు సన్నద్ధమయ్యారు. తన పొలంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయద్దని రమేష్ అడ్డు చెప్పడంతో ఆగ్రహించిన బాణాల కిట్టు, కనసంద్రం శ్రీనాథ్, కనసంద్రం వెంకటరమణ తదితరులు కర్రలు రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో టిడిపి నాయకులు రమేష్ నాయుడు (35), గణేష్ (25), వెంకటరమణ (50) చక్రపాణి (40) లు గాయపడిన వైసిపి సంబంధించి సరోజమ్మ (60) లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన తెలుగుదేశం పార్టీ నాయకుల్ని మదనపల్లి టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే దోమ్మలపాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్ భాషా కుమారుడు, పలువురు టిడిపి నాయకులు పరామర్శించారు. విషయం తెలుసుకున్న డి.ఎస్.పి కొండయ్య నాయుడు ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నవారిని కలిసి వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో తిరిగి ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త తిరిగా పోలీస్ ఫిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఘర్షణ జరిగిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ ల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ఘనమైన గణితానికి ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ఖాజీపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తన అపార మేధా సంపత్తితో చిటికెలోనే పరిష్కరించి వారి ప్రశంసలు అందుకున్న భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి జన్మదినం సంధర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని యావత్ భారతీయులు వేడుకలుగా నిర్వహించడం జరుగుతుంది. దీనిని పురస్కరించుకొని బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో శనివారం నాడు గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రూప్-1 ఆఫీసర్ బీరం శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. ముందుగా ముఖ్య అతిథి, గణిత అధ్యాపకుల చేతుల మీదుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు, జ్యోతి ప్రజ్వలనతో వేడుకను ప్రారంభించారు. ప్రపంచంలో అందరూ ఏదో ఒక రూపంలో మ్యాథ్స్‌ని తమ జీవితాలలో వాడడం జరుగుతుందని, అటువంటి గణిత దినోత్సవాన్ని శ్రీనివాస రామానుజన్ గారు గణిత శాస్త్రంపై పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలు కనిపెట్టినందుకు ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం ఆయనకు దక్కిందని చెప్పారు. బీరం విద్యా సంస్థల అధినేత, కడప జిల్లా బీజేపి ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ఈ నాడు ప్రపంచం ఏ రంగాలలో ముందంజ వేయలేదని, మన దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందని, గణితం లేకపోతే ప్రపంచం పురోగతి సాధించలేదని తెలిపారు. బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ మ్యాథ్స్ అనేది మనిషికి హృదయం లాంటిదని, మనం జీవించే ప్రతి సెకను, ప్రతి నిమిషంలో మ్యాథ్స్ అనేది ఉందని, జీవితంలో మనకు వచ్చే ప్రతి సమస్యకు మ్యాథ్స్‌కు సంబంధం ఉందని, గణితంలోని ప్రతి అంశం లేదా రూపం ప్రతి రోజు మన జీవితాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. విధ్యార్థులు చేసిన గణితానికి సంబంధించిన ప్రాజెక్ట్ వర్క్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్పీచ్‌లు అందరిని అలరించాయి. వేడుకలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేం చందర్, అధ్యాపకులు, విధ్యార్థులు, పీఈటీలు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ నరసింహాస్వామికి పూజలు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ లో వెలసియున్న శ్రీ అభయలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శనివారం లక్ష్మీనరసింహాస్వామికి వైభవంగా పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా తెల్లవారుజామున స్వామికి అభిషేకం చేశారు. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆలయంలో ఘనంగా స్వామివారికి పూజలు జరుగుతున్నాయి. పూజలకు విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. ప్రతిరోజూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ధనుర్మాసం సందర్భంగా సంక్రాంతి వరకు స్వామివారికి సూర్యుడు ఉదయించే లోపే అభిషేకాలు జరుగుతున్నాయి.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సిద్దవటం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీ ఎస్పీ 11వ పోలీస్ పటాలం ఆవరణలో ముందస్తుగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి కమాండర్ డి.నాగేశ్వరప్ప, రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహణ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పశువుల పాక వద్ద ఫాదర్ జాన్ లారెన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్‌లు కట్ చేశారు. అనంతరం క్యాండిల్స్ పట్టుకొని క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య, టీడీపీ నేతలు చెంచయ్య నాయుడు, రామ్మోహన్ నాయుడు, రాజశేఖర్, కృష్ణ, సుబ్బారెడ్డి, పోలీస్ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ బహిరంగసభను జయప్రదం చేయండి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):

విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో జనవరి 5వ తేదీన విజయవాడలో హైందవ శంఖారావంలో భారీ సంఖ్యలో హిందువులు పాల్గొని జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎస్ సంఘచాలక్ చెన్నంరాజు రామకోటిరాజు, ఆర్ఎస్ఎస్ కొండ కార్యవహ అక్కిరాజశేఖర్‌రెడ్డి, బద్వేలు నగర కార్యవాహ సాకి ఈశ్వరయ్య, హైందవ శంఖారావం, కన్వీనర్ కొండపల్లి వెంకట సుభాష్‌కుమార్‌లు పేర్కొన్నారు. శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మనమంతా హిందూధర్మం కొరకు మన శక్తి మేరకు పనిచేస్తున్నామని, అయోధ్య శ్రీరామచంద్రుల శోభాయాత్ర మన బద్వేలు పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించామని, అలాగే ఈ మధ్య ఆర్ఎస్ఎస్ పథ సంచలనం అతి తక్కువ సమయంలో ఘనంగా చేసిన విషయం తెలిసిందే అన్నారు. జనవరి 5వ తేదీన విజయవాడలో హైందవ శంఖారావం పూరించి లక్షలాది హిందూ సింహాలతో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వానికి బలమైన హెచ్చరిక చేస్తూ దేవాలయాలపైన రాజకీయ పెత్తనాన్ని దేవాదాయ శాఖను రద్దు చేయమని కోరుబోతున్నామన్నారు. పై విషయాల పై మాట్లాడుకొనుటకు ఈ నేడు సాయంత్రం 5 గంటలకు మెయిన్ బజారు పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ సరస్వతీ శిశుమందిరంలో జరిగే సమావేశమునకు తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరారు.

చిన్నారులకు తెలియచేయాలి

రైల్వే కోడూరు డిసెంబర్ 21 ప్రభాత వార్త:

పండుగ గురించి భావితరాల పౌరులకు తెలియజేయాలని రైల్వేకోడూరు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కె ఎం దేవ సుందరం అన్నారు. శనివారం పట్టణంలోని హెచ్ఎంఎం హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పండుగ ఏవిధంగా చేయాలో తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఇది క్రిస్టియానిటికి చెందినది, కాబట్టి క్రిస్టియన్ పండుగ పండుగ వివరాలను తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు పుష్పరాజ్ మల్లయ్య,మేరీ గ్లోరియా, శివ శంకర్ రాజు, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులకు పండుగను గురించి క్రమశిక్షణ గురించి సక్రమంగా వివరించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ను పురస్కరించుకొని చిన్నారులు చేపట్టిన బాల యేసు కార్యక్రమం సూపర్లను ఆకట్టుకుంది. దాదాపు 400 మంది పైగా చిన్నారులు పాల్గొన్న, ఈ కార్యక్రమం ఎంతో ఉల్లాసాన్ని చిన్నారులకు కలిగించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, రాధా రాణి, కృష్ణ, చందు, కళ్యాణ వర్మ, హరి గౌడ్, శ్రీదేవి ఆశాలత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

- నియోజకవర్గ యువ నాయకుడు రాజా నాయుడు

సిద్దవటం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

రైతుల భూ సమస్యల పరిష్కారం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని గత ప్రభుత్వంలో రైతుల భూములు, భూ అన్యాక్రాంతం చేసినా పట్టించుకునే నాథుడు లేడని ఆయన అన్నారు. మండలంలోని జంగాలపల్లె గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో నియోజకవర్గ యువనేత, రాజా నాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల భూములు అన్యాక్రాంతం చేసినా పట్టించుకునే నాథుడు లేరని ककూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సర్వీసులు ఏర్పాటు చేసిందని రైతుల భూ పట్టాల పాస్ పుస్తకాలపైన రాజముద్ర లేకుండా అప్పటి ప్రభుత్వంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో పెట్టడం రైతులను మోసగించడమే అని రైతులు భూములు అన్యాక్రాంతం చేస్తే మా రాష్ట్ర సీఎం కొత్త చట్టం అమలు చేశారని రైతుల భూముల సమస్య పరిష్కారం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత, సర్పంచ్ వెంకటమ్మ, సర్వేయర్, సుదర్శన్, వీఆర్వో కేశవులు, పంచాయతీ కార్యదర్శి జానకీ, తెదేపా నేతలు, రైతులు పాల్గొన్నారు.

రైతుసదసులో పరిష్కరించుకోవాలి

రాజుపాళెం, డిశంబరు21, ప్రభాతవార్త.

రైతులు వారి భూసమస్యలను పరిష్కరించుకొనుటకు ప్రభుత్వం తమ గ్రామాలలో రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నది సద్వినియోగం చేసుకొని పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వాసువేవపురం గ్రామంలో శనివారం నిర్వహించిన రెవిన్యూసదసుకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో సంబంధిత అధికారులు పరిష్కరించి న్యాయం చేస్తారని, ఈవిషయంలో నేను కూడా అధికారుల పనితీరును పర్యవేక్షణ నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్ఐ హుసేన్‌రెడ్డి, సర్వేయర్ భాస్కర్, విఆర్ఓ అశోక్‌కుమార్, టిడిపి నాయకులు క్రిష్ణారెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా వుంటే చర్యలు తప్పవు

బద్వేలు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

సిద్ధవటం రోడ్డులో గల చికెన్ షాప్‌ల వద్ద శనివారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పారిశుధ్య పనులు పరిశీలించారు. షాప్‌ల ముందు అపరిశుభ్రత, ట్రాఫిక్ అంతరాయం, దుర్వాసన రావటం వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతుందనీ ప్రజల నుండి అనేక పిర్యాదులు ముఖ్యంగా ఆర్టీసి బస్ స్టాండ్ సమీపం నుండి వస్తున్నాయన్నారు. కావున చికెన్ షాప్ ల దగ్గర గానీ మరియు లోపల గాని పరిశుభ్రంగా వుంచుకుంటూ దుర్వాసన రాకుండా చూసుకోవాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హెచ్చరించారు. అలాగే లోడింగ్, అన్లోడింగ్ చేయునప్పుడు వ్యర్థాలు కిందపడటం వలన అపరిశుభ్రత మరియు దుర్వాసన వలన ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారు. చికెన్ షాప్ ల వద్ద ట్రాఫిక్ కి అంతరాయం కలిగేలా నిర్మాణాలు,బోర్డులు వున్నాయని గమనించి తక్షణమే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశించారు. అదే విధంగా తోపుడు బండ్లు వారు కూడా డస్ట్ బిన్ లు ఇచ్చినప్పటికీ చెత్త రోడ్డుపైన వేస్తున్నారని, చెత్త రోడ్డుపైన గానీ బహిరంగ ప్రదేశాలలో గానీ వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజన్

గాలివీడు, డిసెంబర్ 21(ప్రభాతవార్త):

ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజన్ అని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి అన్నారు. శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ గణిత దినోత్సవం వేడుకలు స్థానిక రవిచంద్ర సీనియర్ సెకండరీ స్కూల్(సీబీఎస్ఈ), గౌతమ్ పాఠశాలల యాజమాన్యం షింటో ఇమ్మాన్యుయేల్, సైజుథామస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మ